అంధకారములో నుండి వెలుగు ప్రకాశించును గాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తునందు వెల్లడిపరచుటకు మా హృదయములలో ప్రకాశించెను. గనుక 'మేము మమ్మునుగూర్చి ప్రకటించుకొనుటలేదు' గాని, క్రీస్తుయేసునుగూర్చి ఆయన ప్రభువనియు, మమ్మునుగూర్చి, యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము. ★

## ఇట్టి ఘనమైన సేవలో.. మాకెందరో... సహకారులు! వారందరికీ వందనాలు!!

రాష్ట్రంలో క్రైస్తవ పేపర్లలో 'క్రైస్తవనాడు'దో విలక్షణ శైలి. అది ఇంతకు ముందెన్నడూ క్రైస్తవులెరుగనిదన్న పాఠకుల సాక్ష్యాలే మాకోబలం. 'క్రైస్తవనాడు'కే సొంతమైన సంచలనాత్మక రాతలతో 13వ సంవత్సరంలోకి ప్రవేశించాం. అందుకు 'దేవునికి స్తోత్రము'.

వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధిచెప్పుము. ★

పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడిన ఈ మాటే మమ్మల్ని అలా నడుపుతోందని సవినయంగా చెబుతున్నాం.

ఆ మాటను బట్టే పరిశుద్ధ గ్రంథంకు భిన్నంగా ఎవరు బోధించినా, వారెంతటి వారైనా వెరువక వారి వారి తప్పుడు బోధల్ని పరిశుద్ధ గ్రంథాన్ని బట్టే ఖండిస్తూ ప్రచురిస్తున్నాం. మేమిచ్చిన దాంట్లో సంపూర్ణత ఉండేట్లు చూచుకొంటున్నాం. అందువల్లే తప్పుడు బోధలు, సిద్ధాంతాల్లో పీకల్లోతు కూరుకుపోయిన వారు బిత్తరపోయి తత్తరపడుతున్నారు. సత్యాన్ని ఖండించలేక కిమ్మనకుండా ఉండిపోతున్నారు.

మేము వాక్యప్రేమికులం. వాక్యాన్ని ఉన్నదున్నట్లు విశదీకరిస్తాం. ఉపమానాలతో వివరిస్తుంటాం. 'లోకం'లో తప్పుడు బోధకులెంతటి వారిగా పరిగణింపబడుతున్నా మేం వెరువం. మా బలం, ధైర్యం వాక్యమే అనగా మన ప్రభువైన యేసుక్రీస్తే. ఆ వాక్యాన్ని కలిపి చెరిపేస్తుంటే చూస్తూ ఊరుకునే రోషంలేని వారం కాము. మన తండ్రియైన దేవుడు రోషంగల దేవుడంటుంది పరిశుద్ధ గ్రంథం. అలాగే కుమారుడైన, జీవంగల దేవుని చేతిలోపడుట భయంకరమని చెబుతుంది. అట్టి బయంకర స్థితిలో పడి ఎవరూ ఆ శిక్షకు పాత్రులవకూడదన్నదే మా ఆరాటం. అందుకే మా పోరాటం. అదే పరిశుద్ధ గ్రంథం చెప్పిన ఆత్మీయ పోరాటం.

ఈ పరిచర్యకు సహకరించిన, సహకరిస్తున్న వారందరికీ 'క్రైస్తవనాడు' కుటుంబం చెబుతోంది మరోసారి వందనాలు. మీ కోసము మేం మా కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకుంటున్నాం. అలాగే 'క్రైస్తవనాడు' పేపరు.. తద్వారా జరిగే అనేక పరిచర్యలు మరింత విస్తరించేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం.

ఇది సువార్తను ప్రచురం చేసే పేపరు. అందుకు సహకరించే వారందరూ ఆశీర్వదించబడతారు. ద్వేషించేవారందరూ ఏమౌతారో అపోస్తలులు కార్యములు 5 అధ్యాయంలో చూడగలమన్న అనేకమంది పాఠకుల సాక్ష్యాలే మాకో ఆదరణ. వారింకా చెబుతూ.. ఎవరైనా 'క్రైస్తవనాడు'కు సహకరించిన తర్వాత, సహకరించకముందున్న వారి పరిస్థితిని బేరీజు వేసుకుంటే ఆ యా సంగతులు వారికి సుళువుగానే తెలిసిపోతుందంటున్నారు. అలాంటి సాక్ష్యాలిస్తున్న వారికి 'క్రైస్తవనాడు' యెడల ఉన్న నమ్మకాన్నిబట్టి ఈ సందర్భాన మరోసారి వందనాలు చెబుతున్నాం. ఈ క్రింది దేవుని మాటను మనందరం మన బ్రతుకున నెరవేర్చాల్సిందేనని అందరికి ప్రేమతో తెలుపుతున్నాం.

సమస్తమును పరీక్షించి మేలైనదానిని చేపట్టుడి. ప్రతి విధమైన కీడునకును దూరముగా ఉండుడి. ★ అలా మనందరం ఉంటే.. సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరుచును గాక. ★ అన్న ఈ మాట మనయెడల నెరవేరక తప్పదు.

మనల్ని పరిశుద్ధపరుస్తున్న 'దేవునికి స్తోత్రము'.

పూర్వము దూషకుడను హింసకుడను హానికరుడనైన నన్ను తన పరిచర్యకు నియమించి నమ్మకమైనవానిగా ఎంచినందుకు నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తుయేసుకు కృతజ్ఞుడనై యున్నాను. ★

ఈ వాక్యానికి సాక్ష్యులుగా ఎందరో క్రైస్తవులు మనకు లోకాన కనబడతారు. అట్టి వారిలో నన్నొకడిని చేసి 'క్రైస్తవనాడు' పేపరు ద్వారా తన పరిచర్యలో వాడుకొంటున్న తండ్రియైన దేవునికి మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నా. 'క్రైస్తవనాడు' పేపరును దేవుని వాక్యాన్ని మరింత సుళువుగా నేర్పే మార్గదర్శనిగా తీర్చిదిద్దుతున్న 'దేవునికి స్తోత్రము'.

**మీ మీ కుటుంబ ప్రార్థనల్లో 'క్రైస్తవనాడు' విస్తరించేట్లు ప్రార్థించ మనవి**

యేసుక్రీస్తుని అనేక నామములతో వర్ణిస్తూ, ఆ నామములకు ఆయనే అర్హుడన్న సువార్తను తొలిపేజీలోనే ప్రకటిస్తూ ప్రారంభం నుండి పాఠకులను దేవునిలో బలపరుస్తున్న ఏకైక పేపరు. పరిశుద్ధ గ్రంథంపై విమర్శనాత్మక ప్రశ్నలు, సందేహాలు లేవనెత్తే ఇస్లాం బోధకులు, క్రైస్తవేతరులకు తగురీతిన సమాధానాలిస్తూ అనగా తిరిగి ప్రశ్నించలేని స్థితి వారికి కల్పిస్తున్న పేపరు. వాక్యాసక్తుల ప్రశ్నలకు ఆశ్చర్యాన్ని కలిగించే... లేఖనమర్మాలను ఆలవోకగా వివరించే పేపరు. దుర్భోధకులెంతటివారైనా వెరువక ఖండించే... పేపరు 'క్రైస్తవనాడు'. గత పదకుండేండ్లగా 'క్రైస్తవనాడు'ను ఎరిగిన లక్షలాదిమంది ఇచ్చే సాక్ష్యం.

దేవుని దయ, మనుష్యుల దయతో 13వ సంవత్సరంలోకి ప్రవేశింపజేసిన 'దేవునికి స్తోత్రము'.


బ్రదర్ వై.కనకరాజు

## 'క్రైస్తవనాడు' ప్రత్యేకతల్లో కొన్ని.. అన్నీ బైబిలుకు అనుకూలమే!

### జీవిత చందాలు అడుగుటలేదు :

'క్రైస్తవనాడు' ఏనాడూ జీవిత చందాలిమ్మని ప్రచురించలేదు. ఇది 'క్రైస్తవనాడు'కే చెల్లింది. అలా అడుగుట పరిశుద్ధ గ్రంథంకు వ్యతిరేకం కాబట్టి. ఎంత దొరికితే అంత చొప్పున విశ్వాసులనుంచి దండుకోడానికే 'జీవితచందా' ఉపయోగపడుట కడుశోచనీయం. రేపటి గురించి చింతించొద్దని పరిశుద్ధ గ్రంథమంటే ఏకంగా 'జీవితం' మొత్తానికి ఎలా అడగ్గలం?! జీవితమంటే ఎవరిది? చందాకట్టే పాఠకులదా? లేక పత్రికదా? ఆలోచించాలి! జీవితచందా పాఠకులు కట్టేరనుకోండి! ఆ పాఠకులు బ్రతికున్నంత కాలం పత్రిక పంపాలా? ఎన్ని సంవత్సరాలు? ఆ పాఠకులు చనిపోయిన తర్వాత సంగతో? ఆ పాఠకుల ఇంట్లో వారెవరైనా మళ్లీ చందాకట్టాలా? లేక అలా పంపుతూనే ఉంటారా?

పాఠకులు చందా కట్టిన తర్వాత ఆ పత్రికో లేక పేపరో ఎంతకాలం నడుస్తుంది? ఇంతకాలం మీకు పత్రిక పంపగలం అన్న గ్యారంటీ ఆయా పత్రికల వాళ్లు ఇవ్వగలరా? లేక ఇస్తున్నారా?

'జీవితచందాలన్నవి' కేవలం దొరికిన కాడికి దొరికినంత దండుకోడానికేనన్నది 'సత్య'దూరం కాదు. ఇది పరిశుద్ధ గ్రంథంలో పట్టున్న వారు చెప్పిందే!! పాఠకులందరూ ఇట్టి విషయాలు గమనించాలి. మరి 'క్రైస్తవనాడు' సంగతో? అన్న సందేహానికి ముందే జవాబిచ్చాం. 'జీవితచందా' అడగమని. సంవత్సరచందా మాత్రమే అడుగుతాం. ఇప్పటికే గత పదకుండేండ్లనుంచి ఎందరో 'క్రైస్తవనాడు' చదివే పాఠకులున్నారు. కాబట్టి 'సంవత్సరచందా' మాత్రమే అడుగుతాం. 'క్రైస్తవనాడు' తొలిపేజీ నుంచే 'సువార్త'తో మొదలై తదుపరి పేజీల్లో పరిశుద్ధ గ్రంథంలోగల అనేక సంగతులను ఆశ్చర్యకర రీతిలో వివరిస్తుంది. 'సువార్త'కు, 'సువార్త సహకారానికి' ఒక సంవత్సరం ముందునుంచే సిద్ధపడాలని పరిశుద్ధ గ్రంథమే ఘంటాపథంగా చెబుతుంది. అందుకే మేం కేవలం సంవత్సరచందా మాత్రమే అడుగుతాం. వాక్యానికి లోబడే పరిచర్య చేస్తాం. అందుకు 'దేవునికి స్తోత్రం'.

### మీ చందా పంపండని ఏనాడూ అడుగుట లేదు:

పాఠకులకు ఫోన్ చేసో లేక ఉత్తరమేసో మీ చందా పంపండని 'క్రైస్తవనాడు' ఏనాడూ అడుగలేదు. అందుక్కారణం... క్రైస్తవులను అడగనవసరం లేదు. ఎందుకంటే వారు అడక్కమునుపే ఇచ్చే దేవుని కలిగున్నవారు. అదే మాదిరి చూపుతారు. అట్టివారే యేసుకు తమ్ముళ్లు, చెల్లెళ్లు తద్వారా దేవుని పిల్లలు. దేవుని పిల్లలను ఆయన పని చేయుటకు ప్రత్యేకించి అడగక్కర్లేదు. ఆయాచితంగా వచ్చే వాటికై వారు వెంపర్లాడరు. ఉచితంగా ఏదీ తీసుకోరు. తాము పొందిన దానికి తగ్గట్లు ఇస్తారేగాని ఎవరికీ ఋణస్థులు కారు.. కాలేరు!

'దేవుని జ్ఞానాన్ని నీ ఆస్తి అంతా ఇచ్చి కొనుక్కోమంటుంది' పరిశుద్ధ గ్రంథం. కాబట్టి 'క్రైస్తవులు' తాము ఆయా పేపర్ల ద్వారా ఎంతగా దేవుని జ్ఞానాన్ని నేర్చుకుంటుంటారో అంతాగా వెల చెల్లిస్తూనే ఉంటారు. అందుకు భిన్నంగా ఉన్న వారు క్రైస్తవులే కారంటుంది పరిశుద్ధ గ్రంథం. పిసినార్లు (లోభులు) 'క్రైస్తవులే' కారు... కాలేరు అని నిర్ద్వంద్వంగా చెబుతుంది పరిశుద్ధ గ్రంథం.